# కనువిప్పు

## ఎస్. పురుషోత్తమాచార్య

**నడిమంచంలో తలొంచుకుని చేతులు నలుపుకుంటూ కూచునివున్న ఆవిడ ప్రొవొకేటివ్ ఫిగర్‌ని చూడగానే దామోదరం మతికాస్తా చలించింది. అనాలోచితంగానే వెళ్ళి ఆవిడకెదురుగా మంచంలో కూచునిపోయేడతను.**

రాత్రి తొమ్మిదయింది. మద్రాస్ సెంట్రల్‌లో రైలు దిగాడు దామోదరం.

పెట్టే బేడా పెట్టుకుని టాక్సీ చేసుకుని బీచ్‌రోడ్డులోని కాపాలి హోటల్ ఆవరణలో దిగిపోయాడు.

లోనికడుగువేసిన దామోదరం వంక అదోలా చూసింది రిసెప్షనిస్టు.

''సారీ! నోరూం!''

దామోదరం ఉలిక్కిపడ్డాడు. అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోనందుకు చింతించసాగేడతను. అన్నాసలైలో తమ ఆఫీసుకి దగ్గరగా వుండడంవల్ల ప్రతిసారీ ఆ హోటల్‌లోనే దిగడం అతనికి అలవాటైంది.

ఆ రాత్రి మరో హోటల్ వెతుక్కోవాలన్న ఆలోచన రావడంతోనే అతని ప్రయాణపు బడలిక కాస్తా అధికం కాసాగింది. రిసెప్షనిస్టు వంక బేలగా చూసాడతను.

''మేడం ఐ విల్ వెయిట్ యిన్ ద లాబీ! ఎవరన్నా ఖాళీ చేస్తే ఆ రూం నాకలాట్ చేయండి. ఎంత రాత్రయినా ఫరవాలేదు'' అంటున్న అతనికి సమాధానం ఇవ్వకుండానే తన పనిలో లీనమయిపోయిందా రిసెప్షనిస్టు.

తొమ్మిది నలభైదాకా లాబీలో కూర్చుని అక్కడవున్న పేపర్లన్నిటినీ తిరగేసి విసుగుపుట్టాక తన పెట్టెల్ని ఓ ప్రక్కనుంచి పోర్టికోలోకి నడిచేడతను.

దూరంగా సముద్రపు హోరు భీకరంగా వినిపిస్తోంది. మరీనా బీచ్ రోడ్డుపై పరుగిడుతున్న కారులైట్లు కాంతులు కాస్తా దూసుకెళ్తున్న బుల్లెట్ కాంతుల్లా కళ్ళని మిరుమిట్లు గొలుపుతున్నాయి.


హోటల్ లాబీలోని ఎయిర్ కండిషన్డ్ వాతావరణం కన్నా వెలుపలి చల్లని సముద్రపు గాలి ప్రాణానికి హాయిగా తోచింది. లాబీని దాటి మెల్లిగా స్విమ్మింగ్‌పూల్ వంక నడిచాడతను.

పూల్ ప్రాంతం నిర్మానుష్యంగా వుంది. అక్కడక్కడా ఒకటీ అరా జంటలు కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

స్విమ్మింగ్‌పూల్ పళ్లెం పైన కూచుని నీళ్ళలో కాళ్ళనాడించసాగాడు దామోదరం. చల్లని నీరు కాలికి తగిలేసరికల్లా వళ్ళంతా పులకరించిందతనికి. శరీరంలోని అలసట కాస్తా క్షణంలో తుడిచిపెట్టుకుపోయింది.

అంతలోనే ఆకాశంలో మబ్బులు తొలగిపోయాయి. నెలవంక తొంగి చూసింది.

వెన్నెల్లో దూరంగా బెంచీలో కూచుని వున్న యువత వంక హఠాత్తుగా చూచాడు దామోదరం. ఆ చీకట్లో అలా వంటరిగా కూచునివున్న ఆడదాన్ని మరోచోట చూచివుంటే చులకన భావం కలిగేది. కానీ ఆవిడ ఖరీదయిన రూపం అతని కలాంటి ఆలోచనని రానియలేదు.




ఆవిడ పరిసరాల్ని గమనించకుండా దూరంలోని సముద్రం వంక చూస్తోంది.

ఆవిణ్ణే రెప్పవాల్చకుండా చూస్తూ అరగంట గడిపేడు దామోదరం. పూల్‌పైన జన సంచారం కాస్తా పూర్తిగా తగ్గిపోయింది. ఆవిడ మాత్రం అక్కడనుంచి కదలకపోవడంతో దామోదరంలో కుతూహలం ప్రారం

భమయింది.

లేచి మెల్లగా ఆవిడవంక నడిచాడతను.

వెన్నెల కాంతిలో ఆవిడ కళ్లు వర్షిస్తున్నాయి. కంగారు పడిపోయాడతను.



"మేడం! ఎనిథింగ్ రాంగ్? కెనయ్ హెల్ప్ యూ?" ఆదుర్దాని వ్యక్తపరిచాడు దామోదరం.

మౌనం ఆమె సమాధానం!

మెల్లగా ఆవిడ ప్రక్కకెళ్లి కూచున్నాడతను.

"మేడం ప్లీజ్ లెట్ మీ షేర్ యువర్ గ్రీఫ్!"

వరదలవుతున్న కన్నీటి తెరల మధ్యలోనుంచి అతని వంక చూసిందావిడ.

"మావారు వస్తారని చిత్తూరినుంచి వచ్చాను. సాయంకాలం ఆరింటికి వచ్చాను. ఇప్పుడు ఢిల్లీ చివరి ఫ్లయిట్ కూడా వచ్చేసింది. కానీ ఆయన రాలేదు. ఎప్పుడొచ్చినా ఈ హోటల్‌లోనే దిగుతారు. ఇంతవరకూ రాలేదు. ఈ రాత్రికెక్కడికెళ్లను?" కళ్ళనీళ్ళ పర్యంతమవుతూ గద్గదికంగా పలికిందావిడ.

"ఫరవాలేదు. ఈ రాత్రి గడిపి రేపు ఉదయం వెళ్లిపోండి. నేను రూం కోసం చెప్పి వుంచాను. పదండి! నేను మిమ్మల్ని రూంలో వదిలి మరో హోటల్‌కెళతాను" త్యాగానికి సిద్ధపడ్డాడు దామోదరం.

ఆవిడ లేచి మౌనంగా అతని వెనకాల నడిచింది.

లాబీలోనికి అడుగువేసిన వారిరువుర్నీ చూచి డ్యూటీ మారిన రాత్రి రిసెప్షనిస్టు కాస్త ఆదరంగా ఆహ్వానించింది.

"నో రూం సర్! బట్ డీలక్స్ ఫామిలీ సూట్ ఈజ్ అవయిలబుల్!"

దామోదరం ఖరకాటంలో పడిపోయాడు. సూట్ అంటే బెడ్‌రూం కాకుండా డ్రాయింగ్‌రూం కూడా వుంటుంది. ఆవిడ ఒప్పుకుంటే తను డ్రాయింగ్ రూంలో రాత్రికి వెళ్ళదీయవచ్చును. అంతగా అవుతే మర్నాడు మరో గదికి మారవచ్చులెమ్మనుకుంటూ ఆవిడ వంక తిరిగేడతను.

ఆవిడ కళ్ళు భయంతో రెపరెపలాడాయి. ఆ తర్వాత మౌనంగా తలూపింది.

దామోదరం రిజిస్టర్‌లో సంతకం పెట్టాడు.

సూట్‌లోకి రాగానే మరో ప్రపంచంలోకి అడుగువేసినట్లయింది దామోదరానికి. అంతటి ఖరీదయిన గదిలోకి ఎన్నడూ అడుగుపెట్టి వుండలేదతను.

సూట్‌లోనికి అడుగుపెట్టగానే సరాసరి బెడ్ రూంలోకి వెళ్లిపోయిందావిడ.

పది నిముషాలు తరువాత వెలుపలికి వచ్చిన ఆవిడ్ని చూడగానే దామోదరం గొంతు కాస్త ఆరిపోయింది.

ఆకాశం నుంచి దిగివచ్చిన అప్సరసలా వుందామె.

తడబడుతూ టాయ్‌లెట్‌లోకెళ్లి స్నానం ముగించుకున్నాడతను.

రాత్రి పదకొండయింది.

ఆ హోటల్లో డ్యూటీ ఫ్రీ షాపొకటి వుంది. హోటల్లో దిగినప్పుడల్లా స్కాచ్ రుచి చూడడం దామోదరం అలవాటు. కానీ ఇప్పుడా యువతి కాస్త తన కోరికకడ్డంగా వుండడంతో క్షణం ఇబ్బందిగా కదిలేడతను.

వచ్చి ముందుగదిలోని టివి ముందు కూచుందా యువతి. తనొకడు ప్రక్కనే వున్నట్లుగా గమనించకుండా మరో మాట లేకుండా శిల్పంలా అందంగా కూచుని వున్న ఆ సౌందర్యరాశి వంక రెప్పవేయకుండా చూస్తూ వుండిపోయాడు దామోదరం.

కానీ మరుక్షణం తేరుకున్నాడతను. వాస్తవ ప్రపంచపు పోకడలు కాస్త అతని వెన్నుని తట్టేయి. బేరర్‌ని పిలిచి ఆవిడకి భోజనం ఆర్డర్‌చేసి గదిలోంచి లిఫ్ట్‌వంక నడిచేడతను.

గంట తరువాత బార్‌నుంచి తిరిగి వచ్చి దగ్గరగా వేసివున్న తలుపుని త్రోసి సూట్‌లోకి అడుగువేసాడు దామోదరం. డ్రాయింగ్‌రూంలోంచి మెల్లగా నడుస్తూ వెళ్లి పడగ్గదిలోకి తొంగి చూచేడతను.

నడిమంచంలో తలొంచుకుని చేతులు నలుపుకుంటూ కూచునివున్న ఆవిడ ప్రొవొకేటివ్ ఫిగర్‌ని చూడగానే దామోదరం మతి కాస్త చలించింది. అనాలోచితంగానే వెళ్లి ఆవిడ కెదురుగా మంచంలో కూచుని పోయేడతను.

అతనలా కూచోవడం చూచి ఉలిక్కిపడి ప్రక్కకు జరిగి బేలగా అతనివంక చూసిందామె.


"మీ కభ్యంతరంలేకపోతే..." అంటూ ఆద్వాన్నయి పోయాడు దామోదరం.

పాలిపోయిన వదనంతో అతని వడిలో గువ్వలా



# కార్టూన్స్ వేయడం ఎలా? [28]

## * సత్యమూర్తి సలహాలు




● టి.వి.సత్యమూర్తి, శ్రీ సత్యసాయి డిజైనింగ్ స్టూడియోస్
11 4 661, రెడ్ హిల్స్ హైదరాబాద్ -500 004.



### పోయింది

"సైకిల్ పోయిందన్నావ్... క
ంప్లయింటివ్వక పోయావా?"
"ఆ. ఎందుకులెద్దూ. ఎలా
వచ్చిందలా పోయింది—"
"?"

—టింకూ (ఇంటికన్నె)

కరిగిపోయిందామె... విజృంభించేడతను.

మర్నాడు తెల్లవారుతూనే ప్రక్కలో కూచుని కుమిలిపోతున్న ఆవిడవంక పశ్చాత్తాపంతో నలిగిపోతూ చూచేడతను.

"క్షమించండి ప్లీజ్ నేను"

అతగాడి మాటల్ని వినిపించుకోకుండా తలగడలో తలదాచుకుందామె.

గబగబా గదిలోంచి నడిచేడు దామోదరం. తను చేసిన తప్పుని తెలుసుకున్న అతని గుండె కాస్త బరువెక్కి పోయింది. లాబీలోని జ్యుయలరీ షాపులోకెళ్లి ఓ డైమండ్ రింగ్ ని ఖరీదు చేసేడతను.

తిరిగివచ్చి పడక గదిలో ఆవిడముందు నుంచుని పోయేడు దామోదరం;

"ఆవేశంలో ఇరువురమూ పొరపాటు చేసాం. కానీ ఈ అనుభవాన్ని మరచిపోకండి. నా గుర్తుగా ఇది వుంచండి! అంటూ డైమండ్ రింగ్ ని ఆవిడ చేతికి తొడిగాడతను.

ఆవిడ తలొంచుకుని నుంచునిపోయింది.

"పదండి మిమ్మల్ని చిత్తూరు బసెక్కిస్తాను" అంటూ వెలుపలికి దారితీసాడు దామోదరం.

ఆవిడ మౌనంగా అతడ్ని అనుసరించింది.

చిత్తూరు బసెక్కించి ఆవిడ చేతిలో ఖర్చుకలంటూ మరో వెయ్యిరూపాయలు వుంచబోయాడతను. బలవంతంగా అంగీకరించిందామె.

బస్సు కదిలి వెళ్లింది. తను ఆవిడకి చేసిన అన్యాయానికి ఎలాంటి శిక్షయినా సరిపోదని మదనపడుతూ వెనుదిరిగేడతను.

అన్నాసలైలో తన పని ముగిసేక సాయంత్రం హోటల్లోని సూట్ కి తిరిగి వచ్చిన దామోదరానికి వాతావరణం కాస్త వెలితిగా తోచింది. రాత్రి అనుభవం తీపి గుర్తుల్ని నెమరువేసుకుంటూ స్కాచ్ రుచితో తెల్లవారదీసాడతను.

ఉదయం తిరుగు ప్రయాణం!

రిసెప్షన్ లో ఆగి బిల్లు చెల్లించబోయిన దామోదరం కాస్త బిల్లువంక చూచి తెల్లబోయాడు.

"ఏంటండి ఇది? నేను హోటల్ లో వుంది ఒకేఒక రోజు " కంగారుగా పలికేడతను.

"కానీ మీ ఆవిడ గత వారంరోజుల్నుంచీ అదే సూట్లో వున్నారు కదండీ" రిసెప్షనిస్టు కంఠం కర్ణకఠోరంగా వినిపించింది.

మొదలు నరికిన అరటి చెట్టులా కూలిపోబోయాడు దామోదరం.

వెలుపల సముద్రపు హోరు ఉధృతంగా వినిపిస్తూనే వుంది.

*